ఈనాడు గురువారం జులై 10, 2025

# బీటెక్ బయోటెక్నాలజీ సీట్లు పెంచండి

## ఉన్నత విద్యామండలికి విద్యార్థుల వినతి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంటెక్ బయోటెక్నాలజీ కోర్సులున్నాయని, బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులు మాత్రం కేవలం రెండు కళాశాలల్లోనే ఉన్నాయని, అందువల్ల బీటెక్‌లో సీట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థులు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డికి బుధవారం విన్నవించారు. బీటెక్‌లో సీట్లు లేకుండా ఎంటెక్‌లో కోర్సులు పెట్టడం వల్ల ఉపయోగం లేకుండా పోతోందని, కనీసం మరికొన్ని కళాశాలల్లో బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులు పెట్టాలని కోరారు. సీట్లు తక్కువగా ఉండటంతో ఆ కోర్సుపై ఆసక్తి ఉన్నవారు ప్రైవేట్, డీమ్డ్ వర్సిటీల్లో ఎక్కువ ఫీజులు చెల్లించి ప్రవేశాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఛైర్మన్ హామీ ఇచ్చారు.

# నేడు ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్లకు తుది గడువు

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియకు నేడు తుది గుడువు అని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. బుధవారం వరకు 74,542 మంది వెబ్‌ఆప్షన్లు పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 13లోపు మాక్ సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఆ తర్వాత విద్యార్థులు రెండు రోజులపాటు వెబ్ ఆప్షన్లు మార్చుకోవచ్చని తెలిపారు.